## ఆత్మసంబంధమైన కట్టడపు రాయి నెం. 108

# వాక్య ప్రకారము సరియైన దానిని ఆలోచించుట

## Thinking Positive according to the Word

“మీరు క్రీస్తుతో కూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదుకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండి యున్నాడు. పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనుడి. ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడా దేవుని యందు దాచబడియున్నది” (కొలస్సీ 3:1-3).

గుర్తుంచుకోండి. యేసుక్రీస్తు మీ మనస్సులో యున్నాడు. (2 తిమోతి 2:8). “మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను, మెప్పైనను ఉండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఎ ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి” (ఫిలిప్పీ 4:8).

ఇప్పుడు ఇది వింతగా యున్నది. అదేమనగా ప్రజలు దీనిగురించి ఎక్కువగా యోచిస్తారు! వారంటారు, “బాగుందీ, నేను బలహీనంగా వున్నాను! నాకు ఎక్కువ విశ్వాసము. లేదు!. నేను అంతమంచి క్రైస్తవుడిని కాదు”. నీవు దానినే చెప్పాలని దయ్యము సరిగా కోరుచున్నాడు. తిన్నగా అప్పుడే నీవు వాడి యొక్క భాషను మాట్లాడుచున్నావు. చూడండి? నీవు తప్పక ఎన్నడూ అది చెప్పరాదు. ఎన్నడూ నీ’ సాక్ష్యమును వ్యతిరేకమైనదిగా చేయవద్దు! అది ఎల్లప్పుడూ అన్నివేళలా సరియైనదిగా ఉంచుము! అది ఎల్లప్పుడూ అన్నివేళలా. సరియైనదిగా వుంచుము. “నేను రక్షించబడి యున్నాను. నా హృదయములో దేవుని కలిగి యున్నాను. నా హృదయమంతటితో నేను ఆయనను నమ్ముచున్నాను”. దైవిక స్వస్థత యందు నీకు నమ్మకమున్నదా? “నా హృదయమంతటితో నేను నమ్ముచున్నాను”.

ఎల్లప్పుడు నీ సాక్ష్యము మరియు నీ తలంపులు, సమస్తమూ... నీవు దానికి సహాయపడ గలిగినట్లైతే ఎన్నడూ నీ హృదయములోనికి ఒక వ్యతిరేఖమైన తలంపును అనుమతించవద్దు. అది దానిని ప్రారంభించినపుడు దానిని అనుమతించవద్దు. బాగున్నది, నీవంటావు, “తలంపులు లోనికి రాకుండా నేను సహాయపడలేను”. సరే

అది ఒక వ్యవసాయ దారుడు తన స్థలంపై పక్షులు ఎగరకుండా నేను ఆపలేను అని చెప్పినట్లుగా వున్నది, కాని నిశ్చయముగా అవి పిల్లలు పెట్టకుండా అతడు ఆపగలడు". కాబట్టి అది ఒక మంచి కార్యమై యున్నది. మీరు చూశారా? అవి వచ్చినపుడు తలంపులను ఆపకుండా నీవు సహాయపడలేవు, అయితే వాటిని అనుమతించవద్దు. అలాగే వాటిని ముందుకు వెళ్ళిపోనీ.. "లేదండీ. యేసుక్రీస్తు నా రక్షకుడై యున్నాడు! దేవుని ద్వారా సమస్తమును నావైయున్నవి. (1 కొరింథీ 3:23). మరియు నేను వాటిని దాచుకొనబోవుచున్నాను. నేను వాటిని గూర్చి సాక్ష్యమియ్య బోవుచున్నాను".

ఆయన దానిని నీకు చేసియున్నాడనీ నీవు ఒప్పుకొనుచుండగా మాత్రమే దేవుడు నిన్ను ఆశీర్వదించగలదు. మన ఒప్పుకోలుకు ఆయన ప్రధానయాజకుడై యున్నాడు. అది నిజమేనా? హెబ్రీ 3:1-2. ఆయన మన ఒప్పుకోలుకు ప్రధానయాజకుడై యున్నాడని చెప్పియున్నాడు (హెబ్రీ. 4:14-16), మనము దానిని అంగీకరించినప్పుడు, దానిని నమ్మి నపుడు, మరియు దానిని ఒప్పుకొన్నప్పుడు మాత్రమే ఆయన దానిని మనకు చేయగలడు. (1)

ప్రజలు వేదిక మీదకు వచ్చుట నేను చూసియున్నాను. నేనంటాను, "నీవు నమ్ము చున్నావా"? ఓ, "బ్రెన్హామ్ సోదరుడా, విశ్వాసమంతయూ నాకున్నది".

ఇప్పుడు వారిని తక్కువగా చేయుట నా భావం కాదు. నేను దానిని గౌరవిస్తాను. అయితే వారు తప్పక ఈ పైగా ఉండవలసినది, మరియు వారు ఇక్కడ దిగువలో ఉన్నారు. అయితే అదేమిటో మీకు తెలుసా? అది విశ్వాసమునకు బదులుగా నిరీక్షణయై యున్నది. విశ్వాసము తిన్నగా ఇప్పుడే దాని పనిని చేస్తుంది. నిరీక్షణ, దానికొరకు నిరీక్షిస్తుంది, కానీ నిజంగా దానిని చేస్తుంది. చూడండి, మనము ఎంతో నిరీక్షణ కలిగియున్నాము, కానీ విశ్వాసము ఉత్పత్తియైయున్నది (హెబ్రీ 11:1-3). విశ్వాసము నిజముగా దానిని చేస్తుంది. చూడండి, మనము ఎంతో నిరీక్షణను కలిగియున్నాము కాని ఎక్కువ విశ్వాసము కలిగిలేము. కాబట్టి ఈ దినమున మనము నిరీక్షణ నుండి సరియైన విశ్వాసమునకు మారవలెను. మరియు అక్కడ సరియైన విశ్వాసము పొందు ఒకే ఒక మార్గమున్నది : అది సరియైన విషయము గూర్చి సరియైన రీతిలో ఆలోచించుటయే. (2)

మరియు ఈ దినమున, మనము మన హృదయమంతటితో దేవునిని నమ్మి, ఆయన కుమారుడైన యేసును అంగీకరించినపుడు, దేవుడు ఆయనయందలి విశ్వాసమును నిజమైనదిగా గుర్తిస్తాడు, అప్పుడు ఆయన పరిశుద్ధాత్మయొక్క వాగ్దానమును తిరిగి పంపంచి మరియు మన విమోచనదినమువరకు మనలను ముద్రిస్తాడు. అది మననుండి భయమునంతటిని తీసివేస్తుంది. క్రైస్తవ్యములో అక్కడ ఏవిధమైన వ్యతిరేకపు తలంపులు లేవు. ప్రతిది జరిగిపోయిన కాలములో యున్నది అది ఇదివరకే ముగించబడినది.

స్వస్థత, ఒక మనిషి చేయగలిగేది కాదు. అది దేవుడు చేసినదైయున్నది. చూడండి? అది ఒక ముగించబడిన కార్యమైయున్నది. (యోహాను 19:30), రక్షణ, ఒక మానవుడు చేయు కార్యము కాదు, సంఘము చేయునది కూడా కాదు. అది ఒక ముగించబడిన కార్యమై యున్నది, మరియు అది పతనము ద్వారా పడిపోయిన సమస్తమును, క్రీస్తు సంపూర్ణము చేసి ముగించిన కార్యముపై నీయొక్క విశ్వాసమై యున్నది, కల్వరి సిలువపైన క్రూరమైన శ్రమను అనుభవించుట ద్వారా, క్రీస్తు యొక్క ప్రాయచిత్తము మరణము ద్వారా దానిని తిరిగి విమోచించియున్నాడు. మరియు ఆయన సమాధిలో యుంచబడ్డాడు, దేవుడు మూడవ దినమున మన నీతికరణము కొరకు ఆయనను మృతులలో నుండి తిరిగి లేపెను.

ఇప్పుడు మన ఒప్పుకోలుపై, దేవుని యొక్క కుడిప్రక్కన కూర్చొని మనకొరకు విజ్ఞాపన చేయుటను మనము చూస్తాము, మరియు ఇప్పుడు నీవు ఎంత ప్రార్థించినను, ఎంతగా నీవు ఏడ్చినను, నీవు ఎంతగా వ్యధ చెందినను, నీవు ఎంత చేసినప్పటికి లెక్కకాదు, అది ఎన్నటికి అంగీకరించబడదు. మొదటగా విశ్వాసము ద్వారా దానిని నీవు అంగీకరించ నంతవరకు, దానిని నమ్మనంతవరకు, దానిని ఒప్పుకోనంతవరకు, దేవుడు నీకు ఏమియు చేయలేదు. నీవు మొదటగా చర్య ప్రారంభించినపుడే, ఆ మార్గములోనే దేవుడు తిరిగి పని చేయగలదు, ఏలయనగా ఆయన ముగించిన కార్యముపై, నీ విశ్వాసపు ఒప్పుకోలు మీద ఆయన విజ్ఞాపనలు చేయుటకు మన ప్రధానయాజకుడై యున్నాడు. ఎవరైనను దానిలో తప్పు కనుగొంటారని నేను నమ్మను. చూడండి? అదే దైవికస్వస్థతకు ఆధారమై యున్నది. (3)

నీవు దైవిక స్వస్థతను గూర్చి ఆలోచిస్తున్నప్పుడు, క్రీస్తును గూర్చి ఆలోచించుము... నీ మనసులో ఆయనను ఉంచుకొనుము, "ఏవి ఖ్యాతిగలవో, ఏవి మెప్పైనవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి (ఫిలిప్పీ 4:8).

ఏదైనా తలంపు మార్గముగుండా వచ్చినట్లైతే, "సరే, బహుశా అది అలాగా కాదు..." అతి త్వరగా మీ మనస్సునుండి దానిని తొలగించుకొనండి. సరియైన వాటిమీద ఆలోచన చేయండి. ఎన్నడూ ఒక వ్యతిరేఖమైన తలంపును మీ మార్గము గుండా వెళ్ళనియ్యవద్దు, ఎలాగైనా, అది ప్రారంభమైనట్లైతే, దానిని ఆగనియ్యవద్దు, నీ తలంపులను యేసుపై సరిగా యుము.

నీవు, చక్రాల కుర్చీలో కూర్చొని, నాకు ఏ నిరీక్షణలేదని నేను నిస్సహాయుతనిని తలంచవద్దు. నీవు నిస్సహాయుడవు కాదయ్యా. ఎన్నడూ ఆ వ్యతిరేఖమైన తలంపును నీగుండా దాటిపోనియ్యవద్దు. అది నిన్ను లంగరు వేయనియ్యవద్దు. నీ మనసుగుండా అది వెళ్ళిపోవుటకు నీవు సహాయపడలేవు. కాని అది నిన్ను ఆపనియ్యవద్దు. (4)

"ఈ దినమున ప్రజలయొక్క గొప్ప ఇబ్బందులలో అది ఒకటైయున్నదని నేను తలుస్తాను. మనము అనేకమైన ఇతర విషయములను మన మనస్సులో కలిగియున్నాము. (2 కొరింథీ 11:1-3). మనము ఒక స్వస్థతా కూటమునకు వచ్చినపుడు సహితము, "సరే, ఈ రాత్రి నేను ఒక ప్రార్ధనా కార్డును పొందలేనట్లుగా కనబడుచున్నది", అని తలుస్తాము. లేక బహుశ, "నా కొరకు ప్రార్ధన చేయబడదేమో". ఆవిధమైన తలంపులను మనము కలిగియున్నంత కాలము ఎక్కువ సాధించలేము.

మన తలంపులలో సరియైనరీతిగా యుందాము. (5)

సరియైన ఆలోచనాధోరణిని గురించి ఎంతో ఎక్కువగా మనము ఈ దినమున వింటాము; నీవు దేనిమీద మనస్సు యుంచినా, దానిని గూర్చి సరిగా ఆలోచించుము (వ్యతిరేకముగా ఆలోచించవద్దు, తె॥తే॥ దారుడు). దయ్యము దానిని చేయగలదు. అక్కడ అన్నిటిమీద ఏలుబడిచేయునది ఒక్కటే యున్నది, అదియే దేవుని యొక్క వాక్యము. నీవు వాక్యమునకు విరుద్ధముగా ఆలోచనచేస్తున్నట్లైతే; నీ ఆలోచనను మర్చిపొమ్ము. వాక్యము మీద ఆలోచించుము. (6)

సరే, అవిధముగానే దయ్యము చేస్తుంది. వాడు సమస్తమునొద్దకు మనలను క్రిందికి తెచ్చి, ఎంతో చక్కగా దానిని చూపించి, మరియు లోనికి వచ్చి, దరిదాపుగా వాక్యము నంతటితో సమ్మతిస్తాడు, కాని వాడు పూర్తిగా దేవుని వాక్యమునంతయూ తీసుకొనడు, అదే మనము తప్పక చేయవలసియున్నది. వాడంటాడు, "అక్కడ ఒక అలాటి నూతనజన్మ యున్నదని నేను నమ్ముతాను. అయితే అది నేను నమ్మేదేమంటే, ఒక మనసులో మార్పు అని అంటాడు".

అయితే అది ఒక మనస్సులో మార్పు కాదుబీ అది ఒక నూతనసృష్టియై యున్నది. సంఘమునకు అవసరమైనది ముఖమును తొలగించుటకాదు; దానికి ఒక మార్పు అవసరమైయున్నది. అది నూతనసృష్టిగా మారవలసియున్నది (2 కొరింథీ 5:17) (7)

ఇప్పుడు, ఈ పరిశుద్ధాత్మ, దేశము మీదుగా ఎగురుచున్న పక్షిరాజుగా ప్రాతినిధ్యము వహిస్తున్నప్పుడు, అది విశ్వాసిని కనుగొంటుంది... ఏ మనిషియు నా యొద్దకు రాలేదు, "ఏ మనిషియు అతడు కోరినట్లుగా నా యొద్దకు రాలేదు. తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ నాయొద్దకు వస్తారు, కాని ఎవ్వడూ తనకైతానుగా నాయొద్దకు రాలేడు". అది నీయొక్క సొంత ఆలోచనకాదు, నీ సొంత ఆకర్షణకాదు. అది దేవుడు ఆకర్షించుటయై యున్నది. (యోహాను 6:39, 44). చూడు, చూడు? "తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ నాయొద్దకు వస్తారు". ఇప్పుడు, పరిశుద్ధాత్ముడు భూమిమీద, ఈ యుగములో దేవుడు ముందుగా నిర్ణయించిన ఆ వ్యక్తులను వెతుకుచున్నాడు (అ?కా? 13:48), మరియు అది దానిని కనుగొనిన వెంటనే, అది యేసుక్రీస్తు మీద, అతీతమైన దేవుని కుమారునిమీద చేసినట్లుగానే చేస్తుంది. ఆయనే మన అందరిని విమోచించియున్నాడు. అది క్రిందికి దిగివచ్చి మానవ హృదయములో దాని నివాసమును ఏర్పర్చుకుంటుంది. (8)

అన్ని విషయములలో, ప్రార్థించండి. మొన్నటి దినమున ఎవరో ఒకరు వచ్చి ఇలా అన్నారు. "బ్రెనోమ్ సోదరుడా, ఫలానా కార్యము చేయుట తప్పు అని నీవు తలుస్తావా?".

నేనన్నాను. "నీవు దేనిని గూర్చి ప్రశ్న వేయుచున్నావు?" చూడండి? అక్కడ ఒక ప్రశ్న నీ మనస్సులో యున్నట్లైతే, దానిని ఒంటరిగా విడువుము. దానిని

ఏమాత్రము చేయవద్దు. దానితో నిలిచియుందుము. నీవు దేనికైనా చేయుటకు ప్రారంభించినపుడు, అది తప్పా లేక రైటా అనే ఒక ప్రశ్న యున్నట్లైతే, దానికి దూరముగా నిలిచియుందుము. అప్పుడు నీవు రైటు యై యున్నావని నీకు తెలుసు.

ఇప్పుడు, అన్ని విషయములను ప్రార్ధనా పూర్వకముగా మొదట పరిగణనలోనికి తీసుకొనవలెను. "మొదట ఆయన నీతిని మరియు రాజ్యమును వెదకండి, అప్పుడు మీకు కావలసివన్నియూ దొరకును (మత్తయి 6:33). స్త్రీలు మరియు పురుషులు, వారియొక్క ఆలోచన మరియు వారియొక్క ఉద్దేశ్యములు దేవునిదృష్టిలో పరిపూర్ణముగా యున్నప్పుడు, వారియొక్క ఆత్మకేవలము స్థానములోనికి వచ్చినట్లైతే, అదే ఎన్నడైన ఉనికి కలిగిన అత్యంతశక్తి గల సంఘములలో ఒకటై యున్నది.

మరియు మీకు తెలుసా, అది సాధారణముగా మనము దేవునిగూర్చి ఆలోచిస్తు న్నప్పుడు మరియు మన మనస్సులను ఆయనమీద వుంచినప్పుడు, దేవుడు మనకు దగ్గరగా వస్తాడు (5)

"నా యొద్దకు రండి, నేను మీ యొద్దకు వస్తాను", అని ప్రభువు చెప్పుచున్నాడు. (యాకోబు 4:8). మనము మనయొక్క మనసును లోకకార్యముల మీద నుండి తీసివేసి మరియు ఎంతో వెర్రితనము, మనము ఆ కార్యముల గూర్చి ఆలోచించవలసిన పనిలేదు, "నా యొక్క హృదయ ధ్యానము, ఓ ప్రభువా! నీకు అంగీకారముగా వుండును గాక " (కీర్తనలు 19:14).

అది మొదటి ఈస్టర్ దినమున ఆ ఇద్దరు అపొస్తులులు, క్లియోపా మరియు అతని స్నేహితుడు ఎమ్మాయి మార్గమున వెళ్ళుచుండిరి. మరియు వారు ఆయనను గూర్చి మాట్లాడుచుండిరి. అప్పుడు ఆయన పొదలో నుండి బయటకు వచ్చి వారితో మాట్లాడుట ప్రారంభించెను... మరియు అప్పుడు ఆయన సిలువ వేయబడుటకు ముందుగా చేసినట్లుగానే ఒక అద్భుతమును వారిముందు చేయుట ద్వారా తన్నుతాను వారికి తెలియపర్చు కొనెను. అప్పుడు వారు త్వరగా వెనుకకు పరుగెత్తి ఇలా అన్నారు, "నిజముగా ప్రభువు లేచి యున్నాడు. మరియు మాకు కనబడియున్నాడు" (లూకా 24:13-35).

ఇప్పుడు, మరియు ఆయనను గూర్చి తలపోయుచున్నది. మరియు, అమె ఆలాగున తలపోయిచూ ముందుకు వెళ్ళుచుండగా ఆమె అకస్మాత్తుగా తన తలను లేపియున్నది. ఆమె ఆ సమయములో సరియైన ఉద్ధేశ్యముతో యున్నది. తిన్నగా ఆమె ముందు ఒక గొప్ప వెలుగు నిలబడియున్నది. బహుశా అరణ్యము గుండా మోషేను నడిపిన, మరియు ఇశ్రాయేలును నడిపిన అదే అగ్నిస్తంబము ఆమె ముందు నిలబడియున్నది, బహుశా ఎంతగానో ప్రకాశించుచున్న ఆ సూర్యకాంతి వంటి వెలుగులో నుండి ఆ గొప్ప ప్రధాన దూతయైన గాబ్రియేలు వచ్చాడు. మరియు అతడు అన్నాడు, "మరియ, నీకు శుభము (మరొక మాటలో "ఆగుము") స్త్రీలలో నీవు ఆశీర్వదించబడినదానవు, ఏలయనగా నీవు దేవుని యొక్క దయపొందిన దానవు" (లూకా 1:26-38) (10)

దేవుని దూతలు నీకు ప్రత్యక్షం కావాలని నీవు కోరినట్లైతే లోకకార్యముల నుండి నీ మనసును తొలగించి దేవునిపై నీ మనసును వుంచుము. (హెబ్రీ 1:14). నీ పని నీవు చేసుకొనుము! నీ సంఘమునకు వెళ్ళుము! నీ పాత్రలు కడుగుపనిలోనికి వెళ్ళుము. నీవు ఎక్కడ వున్నప్పటికీ రాత్రి మరియు పగలంతయూ నీ మనసును ఆయన మీద వుంచుము (కీర్తనలు 16:8) అప్పుడు దేవుడు ఏదో కార్యాన్ని చేస్తాడు. నీవు ఆయన దగ్గరకు వచ్చు చున్నావు. నీవు లోకమును బయటకు మూసివేయవలసి యున్నది! కేవలము నీవు ఆయన ఏకముగా వున్నారు. (11)

ఇప్పుడు ఆలోచించండి అదే మన భావము, అయితే సమస్తము లోపరబడి యున్నది. "నేను ఇక ఎంమాత్రము నా సొంత ఆలోచన కాదు. ఇదివరకు ఆలోచించినట్లుగా, ప్రభువా నేను ఆలోచించుట లేదు. నీవు ఆలోచించినట్లుగా నేను ఆలోచించబోవుచున్నాను. మరియు నేను స్వస్థపడియున్నానని నీవు వాగ్ధానం చేసియున్నావు. నేను దానినే ఆలోచిస్తాను. నా ఆలోచనను నీకు లోపరుస్తాను. నేనిక ఎంతమాత్రము నా రోగము గూర్చి ఆలోచించను. నేను కలిగియున్న వ్యాధిని గూర్చి ఇక నేను ఆలోచించను. నీవు చెప్పినదానిని గూర్చి ఆలోచించుట తప్ప నేను దేనిగురించి ఆలోచించను". బ్రదర్, బ్రన్హామ్ ముందుకు కొనసాగియున్నారు : ఇప్పుడు, కొన్ని నిమిషముల క్రితము సరిగ్గా నీవలెయున్న ఒక వ్యక్తి నీముందు

నిలబడియున్నాడు. నీవు ఇక్కడ రోగిగా యున్నావు. కానీ అక్కడ ఆరోగ్యముగల ఒక మనిషి నిలబడియున్నాడు. తిన్నగా ఆ ఆరోగ్యము గల మనిషిలోనికి యేసు క్రీస్తు నిన్ను పిలుచుచున్నారు. ఇప్పుడు, నీవు సరిగ్గా విశ్వాసము. ద్వారా నీవు కళ్ళుమూసి యుండగా ఆ మంచి ఆరోగ్యము గల శరీరములోనికి నడిచి వెళ్ళుము, అప్పుడు ఇంకా ముందుకు నడుచుకొని వెళ్ళుము, ఇంకా ముందుకు నడుచుకొని వెళ్ళుము. (2 కొరింధీ 3:18) (12)

Reference:


[1] "Law" (55-0115), par. E-18.

[2] "The Position of a Believer in Christ" (55-0227A), par. E-25.

[3] "Jehovah Jireh" (56-1209E), par. E-18-19.

[4] "Blind Bartimaeus" (55-1115), par. E-29-30.

[5] "Mary's Belief" (59-0409), par. E-9.

[6] "Why It Had to be Shepherds". (64-1221), par. 70.

[7] "Unbelief Does Not Hinder God", (62-0128M), par. E-35.

[8] "Easter Seal" (65-0410), par. 85-86.

[9] "Enticing Spirits", (55-0724). par. 43-45.

[10] "The Unchangeable Word of God", (60-0724), par. E-37-38

[11] "Jehovah Of Miracles" (59-1126), par. E-24.

[12] "Go, A wake Jesus" (63-1130E), par. 274.


Spiritual Building Stone No. 107 (Updated 2012) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany.

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it."“(Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).


Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) Mylavaram.
Krishna Dist, A.P., Pin-521 230.
Cell: 96033 51718.



(First Print: Aprit 2015, 1000 coples)